# గెలిపిస్తే సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్

**- సిరిసిల్ల ప్రజలకు బాండ్ పేపర్ రాసి ఇచ్చిన బిజెపి అభ్యర్థి రాణిరుద్రమ**

సూర్య రాజన్న సిరిసిల్ల



(వివరాలు 2లో)




# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

బుధవారం 22 నవంబర్ 2023 | 8 పేజీలు


# అబ్బా...! ఏమిరాబై....

# వాట్సప్ గ్రూపుల గోల..!!



- తెల్లారక ముందే గ్రూపుల్లో మెసేజ్ లు
- వాట్సాప్ గ్రూప్ ల్లో పార్టీల కార్యకర్తల లొల్లి
- ఇబ్బందులు పడుతున్న గ్రూపు ల సభ్యులు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ఆయా పార్టీల అభ్యర్థుల ప్రచారం గ్రామాల్లో జోరందుకుంది. ముఖ్యంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇంటింటి ప్రచారంతోపాటు, గ్రామ గ్రామాన ప్రచార రథాలతో ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రచార గడువు తక్కువగా ఉండడంతో ఓటర్లందరినీ కలిసి ఓట్లు అడగడం అసాధ్యం. అందుకని (వాట్సాప్) సామాజిక మాద్యమాల ద్వారా ఓటర్లకు దగ్గర ఆయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే పట్టణాలు, గ్రామాల్లో వాట్సాప్ గ్రూప్ లను కార్యకర్తల ద్వారా తయారు చేసుకొని సోషల్ మీడియా ద్వారా ప్రచార చిత్రాలు, లఘు వీడి యోలు తీసి ఎప్పటికప్పుడు విస్తృత ప్రచారం చేస్తూ ఓటర్లకు చేరువయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్,బీజేపీ, బిఆర్ఎస్, బీఎస్పీలు రాష్ట్ర, జిల్లా మండల స్థాయిలో ప్రత్యేకంగా సోషల్ మీడియా సైన్యం పనిచేస్తుండగా ఆయా పార్టీల (మిగతా 2లో)

# పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

- తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ
- పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేయాలి
- నిబంధనల మేరకు సకాలంలో అనుమతులను అందించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

నవంబర్ 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పోలింగ్ (మిగతా 2లో)



# మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి

- కోరుట్ల బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్
- వైద్యునిగా ఎన్నో సేవలందించాను
- ప్రజాసేవకు అవకాశం ఇవ్వండి
- తూర్పు పడమర పార్టీలకు బుద్ధి చెప్పాలి



సూర్య, మెట్ పల్లి టౌన్

మీకు సేవ చేసే భాగ్యం కల్పించండని కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ విజ్ఞప్తి చేసారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా పట్టణంలోని పలు వార్డులలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తనయుడు కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ మంగళవారం కార్నర్ మీటింగ్‌లలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. మొదట కార్యక్రమాన్ని చావిడి రోడ్డులోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద భూమాత దేవికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు. పలు వార్డుల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రాన్ని యాబై సంవత్సరాలు ఆంధ్రావాళ్ల చేతిలో పెట్టి బానిసలుగా బతికామని, కేసీఆర్ వచ్చాకే మన తెలంగాణ మనకు వచ్చింది అని అన్నారు.కేసీఅర్ మన రాష్ట్రన్ని దేశంలోనే (మిగతా 2లో)



# టికెట్లు ఇస్తానని కోట్లు వసూలు చేసిన బండి సంజయ్

- తుల ఉమకు వ్యతిరేకంగా 20 కోట్లకు టికెట్ అమ్ముకున్నాడు
- కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు భు మాఫియాతో భాగస్వాములు
- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గంగుల కమలాకర్

సూర్యకరీంనగర్ రూరల్

పార్టీలో టికెట్లు ఇస్తానని చెప్పి కోట్ల రూపాయలు వసూళు చేసిన వ్యక్తి బండి సంజయ్ అని ఆ అవినీతి సొమ్ముతో గెలిచేందుకు మళ్ళీ వస్తున్నాడని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున డప్పు చప్పుళ్ళు, తెలంగాణ సాంప్రదాయం ఉట్టి పడేలా బతుకమ్మ బోనాలతో ఘన స్వాగతం పలికారు. మంత్రి గంగుల ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ...బీసీ బిడ్డ తుల ఉమ పోటీ చేసేందుకు సిద్ధం కాగా ఆమెకు వ్యతిరేకంగా నిలిచిన వ్యక్తికి 20 కోట్ల రూపాయలకు టికెట్ బండి సంజయ్ (మిగతా 2లో)



# అబ్బా... ఏమిరా బై.. వాట్సాప్ గ్రూపుల గోల..!!

*(మొదటి పేజీ తరువాయి)*

అభ్యర్థులు వ్యక్తిగతంగా సోషల్ మీడియా బృందాలను రంగంలోకి దించారు. సొంత పార్టీ హామీలు, ప్రత్యర్థుల ఆ రోపణలు తిప్పకొట్టేలా నిత్యం చేపడుతున్న ప్రచారపర్వానికి సంబంధించిన చిత్రాలు వీడియోలు రూపొందించేందుకు ప్రత్యేకంగా, యూట్యూబ్ చానెళ్ల నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చు కొని సోషల్ మీడియా ప్రచార వ్యూహకర్తలకు రూ. లక్షలు చెల్లిస్తున్నారు.

**మెసేజ్ లు చూడలేక తిప్పలు పడుతున్న సభ్యులు.**

ఆయా పార్టీలు ఏర్పాటు చేసుకున్న వాట్సాప్ గ్రూపులోని మెసేజ్ లను చూడలేక చదవలేక డిలీట్ చేయలేక అబ్బా ఏమిరా బై ఈ వాట్సాప్ ల గోల అంటూ ఇబ్బందులు పడుతున్నారు.ఇదంతా బాగానే ఉన్నా ఎన్నికల వేళ సాంకేతిక పరిజ్ఞానం మితిమీరిపోతోంది. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి చేస్తున్న ప్రచారం సగటు ఓటర్లను సైతం ఇబ్బంది పెడుతోంది. ఫొటోలు, వీడియోలు, సమావేశ సమాచారాన్ని పదుల సంఖ్యలో ఒకేసారి గ్రూపులో పోస్టు చేస్తుండడం ఓటర్లకు విసుగు తెప్పిస్తోంది. గ్రామం, మండలం, నియోజకవర్గ స్థాయిలో ప్రధానపార్టీల నాయకులు వారికి తెలిసిన నెంబర్లతో గ్రూపులు ఏర్పాటు చేశారు. తమ గ్రూపులో ఎక్కువ మంది ఉన్నారని చెప్పుకోవడానికి వారి వద్ద ఉన్న నెంబర్లన్ని కలుపుతున్నారు. ఏదైనా పార్టీకి చెందిన వాట్సాప్ గ్రూపులో ఓ వ్యక్తిని యాడ్ చేస్తే ఇష్టం ఉన్నా లేకున్నా మొహమాటంతో పోస్టులను చూడలేక చదవలేక సతమతమవుతున్నారు.

**ఎగ్జిట్ అయితే నష్టమేమో..**

ఆయా పార్టీలు ఏర్పాటుచేసిన వాట్సాప్ గ్రూపులో చేసేది లేక పొరపాటున ఎగ్జిట్ అయితే పార్టీ మనిషి కాదని, భావించే అవకాశం ఉందని గమ్మున ఉంటున్నారు. ఒకే గ్రూపులోనే పార్టీకి అనుకూలంగా, వ్యతిరేకంగా పోస్టులు పెడుతు ఒడడంతో సామాన్య ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు.పార్టీల ప్రచారచి త్రాలు, వీడియోలతో సెల్ఫోన్లలో నెట్ డాటా తొందరగా అయిపోతోందని, మళ్లీ రీచార్జికి డబ్బులు ఖర్చవుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఏదీఏమైనా ఈ ఎన్నికల సీజన్లో వాట్సాప్, ఫేస్బుక్, యూట్యూబ్ ప్రచార లొల్లితో ఓటర్లకు తిప్పలు తప్పడం లేదు. దీనిపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించి వాట్సాప్ గ్రూపులో మెసేజ్లను నియంత్రించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి

*(మొదటి పేజీ తరువాయి)*

నెంబర్ వన్ గా చేశారని, ఇదంతా కేసీఆర్ పనితనం వల్లనే జరిగిందని తెలిపారు. ఇతర పార్టీలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మవద్దని అభివృద్ధి అంటేనే కేసీఆర్, కేసీఆర్ అంటేనే తెలంగాణ అని కొనియాడారు. కెసిఆర్ ఏం చేశాడని ఇతర పార్టీలు ప్రశ్నిస్తున్నాయి కానీ ఏం చేయలేదు అని మేమంటున్నాం, మొదటగా ప్రజలకు కావలసిన నీళ్లను అందించాడు, రోడ్లను వేయించాడు, ఎక్కడ లేని విధంగా ఆడబిడ్డలకు బీడి పెన్షన్లు ఇచ్చాడని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నో పార్టీలు వస్తాయి. తూర్పు నుండి ఒక పార్టీ పడమర నుండి ఒక పార్టీ వస్తున్నాయి వాటిని తరిమికొట్టండి. కానీ మన బిడ్డ నా తనయుడు సంజయ్ ఈ ఊర్లోనే పుట్టి ఇక్కడే పెరిగాడని అన్నారు. ఇక్కడి ప్రజల కష్టాలు, బాధలు సంజయ్ కి బాగా తెలుసు అని అన్నారు. పట్టనాన్ని అభివృద్ధి చేశానాని, అభివృద్ధి అంతా ఒక్కసారిగా జరగదని ఇప్పటికీ చేస్తున్నాము అని అన్నారు. ఇంకా తనయనికి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తాడని తెలిపారు.అనంతరం సంజయ్ మాట్లాడుతూ కరోనా టైంలో ఇక్కడే ఉండి ఎంతో మందికి వైద్య సేవలను అందించాను. కానీ పొరుగు పార్టీల వాళ్లు ఎన్నికల ముందు వస్తారు, ఎన్నికలయ్యాక వెళ్తారు. కానీ నేను ఇక్కడే ఉంటాను. మీ సేవకై వచ్చాను, ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ప్రజలను కోరారు. మనకు ఇప్పటివరకు కరెంటు కోతలు ఉండేవి చెట్ల కింద కూర్చుని మన అక్కలు బీడీలు చేసుకునేవారు, కానీ మన కెసిఆర్ వచ్చాక 24 గంటల కరెంటు వచ్చిందని అన్నారు. అలాగే మన బీడీ పెన్షనర్లు అందరికీ ఇప్పటివరకు బీడీ పెన్షన్ కటాఫ్ ఉన్నవారికి వచ్చేది, కానీ ఇకనుండి బీడీలు చేసే ప్రతి మహిళకి పెన్షన్ వస్తుందని తెలిపారు. నిరుపేద కుటుంబంలో పుట్టినా ప్రతి ఆడపిల్లకి కళ్యాణ లక్ష్మి ద్వారా ఒక లక్ష రూపాయలు అందిస్తున్నామని, అలాగే డెలివరీ అయిన ప్రతి ఆడపిల్లకి కెసిఆర్ కిట్టు అందిస్తున్నామని తెలిపారు.ఇరవై నాలుగు గంటల కరెంటుతో రైతుల కష్టాలు తీరాయని, ఇప్పటివరకు రైతులకు రైతుబంధు, రైతుభీమా ఇచ్చాము. కానీ మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మన పట్టణంలో భూములు లేని వారు చాలామంది ఉన్నారు, వారికి కూడా కుటుంబంలో ఎవరైనా చనిపోతే ఐదు లక్షల బీమా ఇస్తామని తెలిపారు. మన ప్రాంతంలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అని మతాలకతీతంగా కలిసి ఉన్నామని, ఎక్కడినుండో వచ్చి ఇక్కడ మతాల మధ్యలో చిచ్చు పెడుతూ, రెచ్చగొడుతున్న ఇతర పార్టీలను ఓడించాలని కోరారు. నేను మీ ప్రాంత బిడ్డను, మీ బిడ్డను నన్ను ఆశీర్వదించి, మీ అందరికీ సేవ చేసుకునే భాగ్యం నాకు కల్పించాలని అన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని, ఇతర పార్టీలకు మెట్ పల్లి ప్రాంతవాసులు వారి బిడ్డనే గెలిపించుకున్నారని వారి ముక్కు మీద వేలు వేసుకునేలా బుద్ధి చెప్పాలి అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రణవేణి సుజాత సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు, పలు వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

*(మొదటి పేజీ తరువాయి)*

రోజు అత్యవసర సేవలు కింద విధులు నిర్వహించే ఓటర్లు తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు వీలుగా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు.పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు మరియు ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ జరిగేలా చూడాలని, అదేవిధంగా ప్రతి రోజూ పంపిణీ పై నివేదిక అందించాలని ఆదేశించారు. ప్రతి రోజూ నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై సమీక్షలను నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమీషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవసరమైన శిక్షణను అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారాలకు సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు .వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి పమేల సత్పతి మాట్లాడుతూ, ఎన్నికల విధులలో పాల్గొనే వారు వారి ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవడానికి పోస్టల్ బ్యాలెట్ సౌలభ్యాన్ని కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. నాలుగు నియోజక వర్గాలవారిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఎంతమందికి కల్పించడం జరిగిందో అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో చోప్పదండి, కరీంనగర్ రిటర్నింగ్ అధికారులు ప్రఫుల్ దేశాయ్, కె. మహేశ్వర్, పరిశ్రమల శాఖ అధికారి నవీన్, ఎస్సి కార్పోరేషన్ అధికారి నాగార్జున, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ డిప్యూటి మున్సిపల్ కమీషనర్ స్వరూపరాణి, తదితరులు పాల్గోన్నారు.

# టికెట్లు ఇస్తానని కోట్లు వసూలు చేసిన బండి సంజయ్.

*(మొదటి పేజీ తరువాయి)*

అమ్ముకున్నడని ఆరోపించారు. సంజయ్ ఎన్నికలు వచ్చిన ప్రతీ సారి ఎదో ఒక డ్రామా ఆడి ఓట్లు దండుకావాలని చూస్తాడని, ఆయన యాక్టింగ్ బ్రహ్మానందం ప్రకాష్ రాజ్ లను మించిపోయిందని ఎద్దేవా చేసారు. భు మాఫియాకు మారుపేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అని, ఆయన సర్పంచ్ గా అవకాశం ఇస్తే కబ్జాలు చేసిన వ్యక్తి ఎమ్మెల్యే అయితే మీ భూములు, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తాడని అన్నారు. బీజేపీ కాంగ్రెస్ అభ్యర్థులు భూమాఫియా లో భాగస్వాములు అని అన్నారు. తనకు వ్యాపారాల వల్ల డబ్బులు సంపాదిస్తే బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ ఏ వ్యాపారం చేసి కోట్ల రూపాయలు సంపాదించారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కబ్జాల వల్ల బొమ్మకల్ గ్రామంలోని భూ రికార్డులు సీబీసీఐడీ వద్ద ఉండే దుస్థితి దాపురించింది అని అన్నారు. 12 ఇళ్లులు కట్టుకున్న కాంగ్రెస్ అభ్యర్థి గ్రామపంచాయతీ భవనం కట్టలేకపోయడని అన్నారు. ఎంపీగా బండి సంజయ్ ను గెలిపిస్తే ఒక్క రోజు ఏ గ్రామానికి రాని వ్యక్తి మళ్ళీ ఓట్ల కోసం ఏ ముఖం పెట్టుకొని వస్తున్నాడని, మహిళలు నిలదీయాలని కోరారు. రానున్న ఎన్నికలు మీ బిడ్డల భవిష్యత్ ను సూచించే ఎన్నికలు అని, ఒక్క ఓటు తప్పు జరిగితే మీ పిల్లల భవిష్యత్ అంధకారం అవుతుందని అన్నారు.ప్రచార కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# గెలిపిస్తే సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్

**- సిరిసిల్ల ప్రజలకు బాండ్ పేపర్ రాసి ఇచ్చిన బిజెపి అభ్యర్థి రాణిరుద్రమ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థిగా తనను గెలిపిస్తే సిరిసిల్లకు మెగా పవర్ లోన్ క్లస్టర్ మంజూరు చేయిస్తానని బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సిరిసిల్ల పట్టణంలో ఆమె తన ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నేతన్న చౌక్ వద్ద ఆమె మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి కేటీఆర్ సిరిసిల్ల నేతన్నలను చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన టెక్స్టైల్ జోన్ ను సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసేందుకు కనీసం ప్రతిపాదనలు కూడా పంపలేదని విమర్శించారు.ఆనాటి సిరిసిల్ల ఎంపీ చెన్నమనేని విద్యాసాగర్ రావు చొరవతోనే సిరిసిల్లలో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటయింది అన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో టెక్స్టైల్ పార్కు మూసివేత దిశగా అడుగులు పడుతున్నాయని, పార్కును నిర్వీర్యం చేశారని ఆరోపించారు. నేతన్నల కళ నైపుణ్యానికి పేరు గాంచిన సిరిసిల్ల పట్టణాన్ని బతుకమ్మ చీరల పేరుతో నాణ్యతలేని చీప్ బట్టల తయారీ కేంద్రంగా మార్చారని ఆమె బిఆర్ఎస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు ఒకనాడు కాటన్ పరిశ్రమకు కేంద్రంగా ఉన్న సిరిసిల్లలో నేడు పని లేక పవర్ లూమ్ లు స్క్రాప్ కింద అమ్ముకునే పరిస్థితి తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా తనను భారీ మెజారిటీతో గెలిపించితే ప్రధాని నరేంద్ర మోడీని ఒప్పించి ఎంపీ బండి సంజయ్ సహకారంతో సిరిసిల్ల పట్టణానికి మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు చేయిస్తానని రాణి రుద్రమ స్పష్టం చేశారు.ఈ మేరకు ఆమె ప్రజలకు రాసిచ్చిన బాండ్ పేపర్ను మీడియాకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ ఆడెపు రవీందర్ పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ తో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేల సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పిఓ, ఎపిఓ లకు గతంలో ఎన్నికల విధులను నిర్వర్తించిన అనుభవం ఉన్నప్పటికి, డిసెంబర్ 30 న జరగనున్న పోలింగ్ నాడు పోలింగ్ కేంద్రంలో నిర్వర్తించే ప్రతిఒక్కరు కచ్చితమైన అప్రమత్తతో ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.మంగళవారం హుజురాబాద్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో పిఓ, ఎపిఓలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి హజరై శిక్షణలో పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రంలో పనిచేసే సిబ్బందికి టెండర్ ఓటు, పోల్ ఓట్ పై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓటును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి వచ్చె ఓటరుకు ఎపిక్ కార్డు లేకపోయిన ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఎదైన ఒకదానిని చిరునామాతో సంబంధం లేకుండా అనుమతించి ఓటును సద్వినియోగించుకునేలా చూడాలన్నారు. మైనారిటీ మహిళా ఓటర్లను గుర్తించడానికి పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వర్తించే మహళా సిబ్బంది ద్వారా దృవీకరించుకోవాలని, పోలింగ్ రోజున ఎవైన సమస్యలు ఎదురైనట్లయితే వెంటనే సెక్టోరల్ అధికారి దృష్టికి తీసుకువేళ్లాలను తెలిపారు. ఓటరు పోలింగ్ కేంద్రంలోని ప్రవేశించినప్పటి నుండి తన ఓటును సద్వినియోగం చేసుకొని తిరిగి వెళ్లే వరకు ప్రతిఓక్కరు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏ పోలింగ్ కేంద్రంలో కూడా ఒక్క ఓటు కూడా దుర్వినియోగం కాకుండా బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. పోలింగ్ రోజు నిర్వర్తించాల్సిన బాద్యతలపై శిక్షణ ఎంతఉన్న, ఖచ్చితమైన నిబంధనలను పాటించి విజయవంతం చేసినప్పుడే ఆ విధులకు సార్ధకత లభిస్తుందని పేర్కోన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి,ఆర్డిఓ ఎస్. రాజు, నోడల్ అధికారి పద్మావతి, హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ సమయ్య, కళాశాల ప్రిన్సిపల్ నిర్మల, శంకరపట్నం తహసీల్దార్ తదితరలు పాల్గోన్నారు.

# ఢిల్లీకి రాజునైనా మీకు కొడుకునే

## - రుణమాఫీ కాకుంటే ఆ డబ్బులను నేనే చెల్లిస్తా
## - ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుజురాబాద్ ను మరో సిద్ధిపేట లా తయారు చేస్తా
## - బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**

ఢిల్లీకి రాజునైన మీకు కొడుకునే అని, మీ దయతో నన్ను ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి వేడుకున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలములోనీ రామకృష్ణాపూర్, మామిడాల పల్లి, ఇప్పలపల్లి, ఎలబాక, గంగారాం, బొంతుపల్లి, కిష్టం పేట, లస్మక్కపల్లి, హిమ్మత్ నగర్, కొండపాక, పోతిరెడ్డి పల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి తో పాటు గెల్లు శ్రీనివాస్ యాదవ్, కౌశిక్ రెడ్డి సతీమణి షాలిని రాగా ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాకముందు రైతుకు పెట్టుబడి లేక వ్యాపారస్తుల దగ్గర వడ్డీ కి తెచ్చుకొనే వారని, కానీ తెలంగాణ రాష్ట్రము వచ్చిన తర్వాత రైతుల సంక్షేమం దృష్టిలో వుంచుకొని 24 గంటల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతుల పెట్టుబడి సహాయం ద్వారా రైతు బంధు, రైతులు అనుకోకుండా మరణిస్తే రైతు భీమా, రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడముతో పాటు వృద్దులకు, వితంతులకు రెండు వేలు, వికలాంగులకు 4 వేల పెన్షన్, సాగునీరు ప్రాజెక్టులు నిర్మించి ప్రతి ఎకరాకు సాగునీరు అందించి దేశములోనే ఆదర్శంగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అని కొనియాడారు. రేపు జరగబోయే ఎన్నికల్లో మా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే గాస్ సిలిండర్ 400 లకు, రైతులు, కౌలు రైతులకు పెట్టుబడి సహాయం 16000 లు, రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేలు, సౌభాగ్య లక్ష్మి క్రింద ప్రతి మహిళకు నెలకు మూడు వేలు, సన్నబియ్యం, గృహలక్ష్మి క్రింద ఇంటి నిర్మాణానికి 3 వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తు ఓటు గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇక్కడి ఎమ్మెల్యేకు ఏడు సార్లు అవకాశం ఇచ్చారు, నాకు ఒక్కసారి అవకాశం చూడండనీ హుజురాబాద్ ను మరో సిద్దిపేట లా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అభ్యర్థి భరోసా ఇచ్చారు.

**రుణమాఫీ కాకపోతే ఆ డబ్బులను నేనే చెల్లిస్తా....**

రాష్ట్రంలోని రైతులకు సంబంధించిన రుణమాఫీకి సంబంధించిన డబ్బులు దాదాపుగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 17 వేల కోట్లు రుణమాఫీ తాలుకు నగదును బ్యాంకులకు చెల్లించిందని మరో 2 వేల కోట్లు మాత్రమే ఇవ్వాల్సి ఉందన్నారు. మిగతా డబ్బు కూడా త్వరలోనే చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని వివరించారు. అప్పుడు కూడా నియోజకవర్గం లోని రైతులకు రుణ మాఫీ అమలు కానట్టయితే తనను కలవాలని, ఏఏ రైతుకు అయితే రుణమాఫీ అమలు కాలేదో వారికి సంబంధించిన డబ్బును తాను బ్యాంకులకు చెల్లిస్తానని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

**మీ ఆడబిడ్డగా..... కొంగు సాచి అడుగుతున్న**

**..... ఒక్క అవకాశం ఇవ్వండి**

**అభ్యర్థి సతీమణి శాలిని రెడ్డి**

మేము 15 సంవత్సరాలుగా ప్రజా సేవలో ఉంటున్నాం, మీ కష్ట సుఖాల్లో పలు పంచుకుంటున్నామని, మీ ఆడబిడ్డగా.....





కొంగు సాచి అడుగుతున్న ..... ఒక్క అవకాశం ఇవ్వండని ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి సతీమణి షాలిని రెడ్డి అభ్యర్థించారు. ప్రభుత్వ పథకాలను మీ గ్రామాల్లో గడప గడపకు ఇచ్చి మిమ్మల్ని ఆశీర్వదించారు. మాకు మీరు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి, సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తానని కోరారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్ మెంట్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జెడ్పిటిసి మాడ వనమాల సాధవరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎక్కటీ రఘుపాల్ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచులు సుజాత కిషన్ రెడ్డి, కొత్తిరెడ్డి కాంతారెడ్డి, చదువు లక్ష్మీ మహేందర్ రెడ్డి, పింగిలి కోమల్ రెడ్డి, బండారి ముత్తయ్య, ఆవాల అరుంధతి గిరిబాబు, గెల్లు రమేష్, కాసర్ల సుధాకర్, రామగుండం రాజ్ కుమార్, ఎంపీటీసీ నల్ల మమత తిరుపతిరెడ్డి, మూల రజిత పుల్లారెడ్డి, మడికొండ భూమయ్య, కాసం వీరారెడ్డి, ఒట్ల దేవయ్య, సారయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగంటి రవీందర్, కోమల్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సమ్మిరెడ్డి, సాగర్, మొగిలి, సందీప్, వార్డు సభ్యులు నాగరాణి, ప్రవళిక, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గడప గడపకు బీఆర్ఎస్ ప్రచారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ 15 వ డివిజన్లో గడప గడపకు కారు గుర్తు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి గంగుల కమలాకర్ తనయుడు గంగుల హారి హరన్ పాల్గొని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో 15 వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రతినిధి వొడ్నాల రాజు,15 వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ వారాల నారాయణ ,15 వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకపాక విద్య సాగర్ , బూత్ కన్వీనర్ లు బండి చంద్ర శేఖర్, కొట్టే మల్లేశం ,డివిజన్ నాయకులు మంచికట్ల కిషోర్ ,పందుగ శ్రీధర్ ,బాకారాపు ప్రశాంత్ , తోండే గ హరీష్, ఇప్పనపల్లి శ్రావణ్ , జూపాక అరవింద్, గాలి రాజయ్య , టి.పర్శరాం , సీరాజ్ , ఇటిక్యాల రాజేందర్ , విక్రమ్ ,శివాజీ , 15 డివిజన్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గడప గడపకు బీఆర్ఎస్

**సూర్య కరీంనగర్ రూరల్**



కొత్తపల్లి పట్టణంలో యువకులు బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ అత్యధికమైన మెజార్టీతో గెలవాలని గడపగడపకు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రచారం చేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో భారతం సురేందర్ గారు భారతం సంతోష్ , సుంకె సత్యం భారతం అఖిల్ ,సతీష్ ,శివ ,జయంత్ ,సాయి,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో విస్తృతంగా ఇంటింటికి టిఆర్ఎస్ నాయకుల ప్రచారం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని 30 వార్డుల్లో మంగళవారం టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి తమ తమ వార్డుల్లో కౌశిక్ రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారాన్ని విస్తృతంగా పట్టణంలోని 5, 7, 15, 17, 29, 30వ వార్డులతో పాటు పలు వార్డుల్లో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు కల్లేపల్లి రమాదేవి, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు ఉజ్మ నూరిన్, ముక్క రమేష్, అపరాధ ముత్యం రాజు, నాయకులు రోశెందర్, ఎండి. ఇమ్రాన్, నిమ్మటూరి సాయి కృష్ణ, పంజాల శ్రీధర్ గౌడ్, కొలిపాక రవి, కొలిపాక అజయ్, కెక్కర్ల సారయ్య గౌడ్, సంపంగి రంజిత్, సిద్ధమల్ల రాజేష్, చౌడమల్ల రోహిత్, గుంపెల్లి జ్యోతి, సొల్లు కిరణ్, అపరాధ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాటన్ మిల్లులో ఇన్ కం టాక్స్ అధికారుల తనిఖీలు

**సూర్య జమ్మికుంట**



అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో జమ్మికుంట పట్టణంలోని వైభవ్ కాటన్ మిల్లులో ఐటీ అధికారులు సోదాలు జరిపారు మంగళవారం ఉదయం జమ్మికుంటకు చేరుకున్న మూడు ఐటీ శాఖ బృందాలు వైభవ్ కాటన్ మిల్లుతోపాటు దాని యజమానులైన ముక్క శివన్న ముక్క నారాయణ గృహాలలో తనిఖీలు చేశారు ఉదయం నుండి సాయంత్రం వరకు పోలీసు బందోబస్తు నడుమ తనిఖీలు జరిపారు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జమ్మికుంట లో ఐటీ సోదాలు జరగడం హుజురాబాద్ నియోజకవర్గం లో కలకలం సృష్టించాయి ఐటీ సోదాల వెనక రాజకీయ కారణాలు ఉన్నట్టు గా భావిస్తున్నారు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటినుండి రాష్ట్రవ్యాప్తంగా పలువురు వ్యాపారుల పైన వ్యాపార సంస్థల పైన కొనసాగుతున్న తనిఖీలలో భాగంగానే జమ్మికుంటలో సైతం ఆదాయ పన్ను శాఖ అధికారుల తనిఖీలు జరుగుతున్నట్లుగా ఓ రాజకీయ పార్టీ కి మిల్లు యాజమాన్యం ఆర్థిక సహకారం అందిస్తుందన్న సమాచారం మేరకు తనిఖీలు చోటుచేసుకున్నాయని రాజకీయ వర్గాల వారు భావిస్తున్నారు కాగా మిల్లు యజమానుల ఆస్తి కలహాల కారణంగానే సోదాలు జరిగాయని పట్టణంలో పుకార్లు వ్యాప్తి చెందాయి సోదాలు ప్రారంభంగా గానే పట్టణంలోని అనేక బడా వ్యాపార సంస్థలు తమ సంస్థలను మూసివేసి వాటి యజమానులు అందుబాటులో లేకుండా పోయారు.

# అభ్యర్థి కౌశిక్ రెడ్డి కోసం మున్సిపల్ చైర్మన్ ప్రచారం

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి కి మద్దతుగా ఇంటింటి ప్రచారం లో భాగంగా 21వ వార్డు లో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు పాడి కౌశిక్ రెడ్డి సోదరుడు పాడి ప్రతీక్ రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి పథకాలు తెలియజేస్తూ మీ ఓటు కారు గుర్తు పై వేసి పాడి కౌశిక్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు . మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని, ఈసారి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధిని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కదీర్,అయిత మహేష్,జన్,అక్బర్,రవి, సతీష్, సాగర్, వెంకటేష్, రుస్తుం, శ్రీకాంత్, రాజేందర్, కృష్ణ, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని 25 అవార్డులో కౌశిక్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు స్థానిక కౌన్సిలర్ బచ్చు మాధవి శివశంకర్ ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు టిఆర్ఎస్ పార్టీ తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని కౌశిక్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించి కేసీఆర్ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# సీఎం కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభా విజయవంతం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

సోమవారం జరిగిన సీఎం కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభా విజయవంతం అయ్యిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ తెలిపారు. నిన్న జరిగిన ప్రజా ఆశీర్వాద సబకు వచ్చిన జనాలతో ప్రతిపక్ష పార్టీల గుండెల్లో రైళ్ళు పరిగెట్టినై అన్ని , ఇక ప్రతీపక్షాల పని అయిపొయింది అని, వాళ్ళు వాళ్ళ దుకాణాలను ఇక బంధు చేసుకోవాలి అని అన్నారు. కాంగ్రెస్ వాళ్ళు వాపునూ చూసి బలుపు అనుకుంటున్నారు అని, బిఆర్ఎస్ ప్రభుత్వం లో సీఎం కేసిఆర్ చేస్తున అభివృద్ధి పనులకు ఆకర్షితులై ప్రజలూ అంతా రసమయి బాలకిషన్ కే జై కొడుతున్నారు. రసమయి బాలకిషన్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా లక్ష మెజారిటీ తో మర్రొక్కసరి గెలువ పోతున్నారు అన్ని అన్నారు. ప్రజా ఆశీర్వాద సభా విజయవంతం కావడానికి సహకరించిన మండలంలోని సర్పంచ్ లకు, ఎంపీటీసీలకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు, పేరుపేరునా ధన్యవాదాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డీ దేవేందర్ రెడ్డి, తుమనపల్లి శ్రీనివాస రావు, దుంద్రా రాజయ్య, అత్మ కమిటి చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు రాజేందర్, ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, నాయకుల వంగాల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.



# స్థానిక బిడ్డను అభివృద్ధి చేసిన ఆశీర్వదించండి

## చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం గోపాల్ రావు పల్లి, అప్పారావుపేట, సండ్రాలపల్లి, తిర్మలాపూర్, దమ్మయ్యపేట, కోనాపూర్ ,గంగారాం తండా, సూరంపేట, కొడిమ్యాల, పూడూరు గ్రామాల్లో మంగళవారం రోజు బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ స్థానిక బిడ్డనైన నన్ను ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారు. ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదు. పార్టీలకు అతీతంగా నేను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నాని అన్నారు. మహానటి సావిత్రి, మహానటుడు కమలాసన్ వలె నటిస్తున్న కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను చూసి మోసపోవద్దు. అందరికీ అందుబాటులో ఉంటున్న.ఏ ఆపద వచ్చినా నేను అండగా నిలుస్తానని అన్నారు. 60 ఏండ్లు



పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కళ్యాణలక్ష్మీ ఎందుకు లేదు?24గంటల కరెంటు ఎందుకు లేదు?రైతు బంధు ఎందుకు లేదు? రైతు బీమా ఎందుకు లేదు? ఆసరా పెన్షన్లు ఎందుకు లేవు? కాంగ్రెస్, బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలి.ప్రపంచంలోనే అతి పెద్ద హనుమాన్ దేవాలయం కొండగట్టులో రూపుదిద్దబోతుంది. తెలంగాణలో నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉంది.కాబట్టి కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలి. అని కోరారు. తెల్లరేషన్ కార్డున్న ప్రతి పేదింటికి కేసీఆర్ బీమా పథకం కింద రూ.5లక్షలు బీమా ఇవ్వడం,ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామనడం,ప్రతి పేదింటి మహిళకు రూ.400లకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న ఆసరా పెన్షన్లు ను రూ.5వేలకు, దివ్యాంగులకు రూ.6వేలకు పెంచడం జరుగుతుంది. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు పంటపెట్టుబడి సాయాన్ని రూ.16వేలకు పెంచడం జరుగుతుంది. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రైతులను,మహిళలను ,అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించడం కేసీఆర్ గారి కార్యదక్షతను తెలియజేస్తుంది.బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిపీ మెన్నేని స్వర్ణలత, జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగారావు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్, పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీలు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## నాయి బ్రాహ్మణులతో ఆత్మీయ సమ్మేళనం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణము లోని ఎన్ బి ఫంక్షన్ హాల్లో నాయి బ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ పాల్గొనీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి రాజేశం గౌడ్, ఎల్ రమణ తనయుడు ఎల్ కార్తికే య, అధ్యక్షులు రాచర్ల విజయ్, మనాల కిషన్ కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై కరపత్రాల పంపిణీ

**సూర్య, రాయికల్**



మండలంలోని అల్లీపూర్,సింగారావుపేట గ్రామాలలో ఓటు హక్కు వినియోగం పై ఇంటింటికి కరపత్రాలను పోలింగ్ బూత్ స్థాయి అధికారులు పంపిణీ చేశారు.కాగా కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి గంగుల సంతోష్ కుమార్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ప్రతి ఓటరు నిర్భయంగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీవో ఓటర్లకు సూచించారు.ప్రతి ఓటరుకు పోలింగ్ స్లిప్పులు అందజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీరి వెంట గ్రామ కార్యదర్శులు,బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26 న జగిత్యాలలో సీఎం కేసీఆర్ బహిరంగ సభ

### – ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్సీ రమణ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని గీత విద్యాలయం గ్రౌండ్లో సీఎం కేసిఆర్ బహిరంగ సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ మంగళవారం గీత విద్యాలయం గ్రౌండ్లో సభ ఏర్పాట్లను స్థలాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. వారి వెంట పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు గట్టు సతీష్ , కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్ నాయకులు సమిండ్ల శ్రీనివాస్,అడువల లక్ష్మణ్, ఓల్లెం మల్లేశం,వొద్ది రామ్ మోహన్,అరుముల్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

### గ్రామ గ్రామాన బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

**సూర్య, రాయికల్**



రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో పట్టణాల్లో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ను మళ్లీ గెలిపించాలని కోరుతూ టిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ లౌడియా సంధ్యారాణి ఆధ్వర్యంలో మండలంలోని ధర్మాజీపేట్,తాట్లవాయి, ఆల్యా నాయక్ తండ, కైరిగూడెం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాయికల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,కౌన్సిలర్లు,వైద్యులు మోర సుమన్ కుమార్,రోజా,కో ఆప్షన్ సభ్యులు,రామాజీపేట, మైతాపూర్, ఇటిక్యాల, భూపతిపూర్,అల్లీపూర్, తదితర గ్రామాలలో నాయకులు ఎమ్మెల్యే గా డాక్టర్ సంజయ్ కుమర్ ను గెలిపించి,గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపించాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో బారాసా అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ నీ భారీ మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ కల్వకుంట్ల సమత ఇంటింటికి ప్రచారం చేశారు. బారాస ప్రభుత్వం లోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి ,సర్పంచ్ సున్నం నవ్యశ్రీ ఎంపిటిసి దేశెట్టి మమత సింగిల్ విండో చైర్మన్ అంకతి రాజన్న మండల టిఆర్ఎస్ అధ్యక్షులు దశరథ్ రెడ్డి ఉపసర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షుడు శివరాజ్యం, నాయకులు జాజాల జగన్ రావు ,సున్నం సత్యం, దేశెట్టి రాజిరెడ్డి, లింబాద్రి, సుమన్ ,శ్రీనివాసరావులు ఉన్నారు.



## బిఆర్ఎస్ లోకి వలసల జాతర...

### - కాంగ్రెస్ నుండి 150 మంది పద్మశాలి కులస్తుల చేరిక..

### - కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కొప్పుల...

**సూర్య వెల్గటూర్...**



ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో ధర్మపురి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలోకి వలసల జాతర కొనసాగుతుంది. పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి కి మద్దతు తెలుపుతూ.స్వలాభం చేస్తున్న నీచ రాజకీయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ను వీడి స్థానిక ఎంపిటిసి మూగల రాజేశ్వరి సత్యం, రాజారాంపల్లి ఎంపిటిసి గాజుల మల్లేశం,వెల్గటూర్ ఎంపిటిసి పెద్దూరి హారిక భరత్, ఎనగందుల తిరుపతి, దాసరి భరత్ ల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల గ్రామానికి చెందిన సుమారు 200 మంది రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మరో వైపు గ్రామ మాజీ సర్పంచ్ దాసరి సత్తయ్య, గ్రామ ఉప సర్పంచ్ పోరండ్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీని వీడి బి ఆర్ ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వీరితో పాటు సుమారు పద్మ శాలి సంఘం సుమారు 200 మంది నాయకులు బి ఆర్ ఎస్ లో చేరగా వారికి గులాబీ కండువా కప్పి మంత్రి కొప్పుల ఈశ్వర్ సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. అభివృద్ధి కి ఆకర్షితులై తనకు మద్దతుగా పార్టీలోకి వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి యజ్ఞంలో పార్టీలకతీతంగా ప్రజలు బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి,సర్పంచ్ లు కొప్పుల విద్యాసాగర్,బోడకుంటి రమేష్,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లూరి రాంచెందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ లో బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

**సూర్య వెల్గటూర్....**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ధర్మపురి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతు గా బి ఆర్ ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను.చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడురంగుతిరుపతి గౌడ్,జడ్పీటిసి బి. సుధారాణి రామస్వామి,గండ్ర విష్ణువర్ధన్ రావ్, జూపాక కుమార్ , గండ్ర వంశీ కృష్ణ, పొనుగోటి రామ్మోహన్ రావ్, గండ్ర నర్సింగ రావ్, పెద్దురి భరత్, కనపర్తి సుధాకర్ రావ్, గుండా జగదీశ్వర్, బందెల నర్సయ్య, బందెల రాజయ్య,కొప్పుల ప్రవీణ్, పరాంకుశం సాయి, పందిరి వెంకటేష్, కొండా సాయినాథ్, దినేష్, రమేష్, చందు, ప్రవీణ్, అనిల్ తేజ,రవి,గాడిపెల్లి మహేష్, మూగల బాను,గాజుల సుమన్,శివరాత్రి నరేష్,మంత్రి నరేష్, ద్యావనపెల్లి శివరాజం, ఎర్రోళ్ల మహేష్, వీరితో పాటు దళిత మహిళా మణులు, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న కల్వకుంట్ల దీప్తి

**సూర్య,కోరుట్ల టౌన్.**



పట్టణంలోని 29వ వార్డులో కోరుట్ల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ సతీమణి దీప్తి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఏ గడపకు వెళ్లిన మొత్తం గులాబీ మయమే ప్రతి ఆడపడుచు మంచి మనసున్న సంజయ్ ని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కోరుకుంటూన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పద్మ, మాజీ కౌన్సిలర్ గండ్ర శిల్పారాజనర్సింగరావు, బిఆర్ఎస్ నాయకులు గుర్రాల ప్రవీణ్,అరుణ్,విజయ్,కిషోర్ మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాల సందర్శించిన ఏపీఎం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం లోని కల్లెడ, తకళ్లపల్లి, అనంతారం,లక్ష్మీపూర్, తిమ్మాపూర్,పోరండ్ల సెర్ప్ కొనుగోలు కేంద్రాలను ఏపీఎం వి.గంగాధర్ మంగళవారం సందర్శించారు. కేంద్రాల్లో రైతు నమోదు, కొనుగోళ్లు, టాబ్ లో నమోదు,పుస్తకాల నిర్వహణ, నాణ్యత ప్రమాణాల పరిశీలన తదితర అంశాలను పరిశీలించారు. రూరల్ మండలంలో 15 కేంద్రాల నుండి 26460 క్వింటాళ్లు, అర్బన్ మండలంలో 4 కేంద్రాల నుండి 4840 క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు చేయడం జరిగింది.ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.సి.లు మరియా, గంగారా రవిందర్,యం ఎస్.అధ్యక్షురాలు యం. సత్తవ్వ,వి.ఓ.ఏ.లు,కమిటీ సభ్యులు,రైతులు తదితరులు ఉన్నారు.



# ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

**- ఎన్నికల పోలింగ్ పై పూర్తి అవగాహన పెంపొందిచుకోవాలి**

**- ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులు,సహాయ ప్రిసైడింగ్ అధికారులది కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు.మంగళవారం వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం కు సంబంధించి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనీ జేఎన్టీయూ కళాశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ లోపల , వెలుపల కార్యకలాపాల నిర్వహణ, ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన, చేయకూడని అంశాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఎన్నికల ఘట్టంలో పోలింగ్ నిర్వహణ రోజు ముఖ్యమైందని, పోలింగ్ దృష్ట్యా చేయాల్సిన అన్ని అంశాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను ప్రతీ ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తప్పకుండా చదవడమే కాకుండా, అందులోని అన్ని నియమాలను పాటించాలని కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నిబంధనలు, నియమాల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని ఆయన కోరారు. శిక్షణ పొందిన నాటి నుంచి పోలింగ్ ముగిసేంత వరకు తీసుకోవా ల్సిన జాగ్రత్తల పట్ల ప్రిసైడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఎన్నికల విధులకు నియమించబడ్డ ఉద్యోగులు ఎలాంటి పార్టీలకు, అభ్యర్థులకు అనుబంధంగా ఉండకూడదని, ఎన్నికల ప్రవర్తన



నియమావళికి లోబడి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్‌లిస్టు తయారు చేసుకొని విధులు నిర్వహించాలనీ చెప్పారు. పోలింగ్ నిర్వహణ పై సిబ్బందికి ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ట్రైనర్ లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి మధు సూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి గంగయ్య, తహశీల్దార్ మహేష్ పాల్గొన్నారు.

## సూర్య రాజన్న సిరిసిల్ల

## అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న బెల్ట్ షాపు నిర్వాహకుడి పై కేసు నమోదు

**సూర్య బోయినపల్లి**



మల్కాపూర్ గ్రామానికి చెందిన కందుల తిరుపతి గౌడ్ అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్నారన్న సమాచారం మేరకు సోదా చేయగా అతని వద్ద 3.6 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి నిర్వాహకుడుపై ఇదివరకే బైండోవర్ పెండింగ్లో ఉన్నందున అతిక్రమించినందుకుగాను లక్ష రూపాయల జరిమానా విధించవలసిందిగా బోయిన్పల్లి తాసిల్దార్ కు నివేదిక పంపనైనది. అక్రమంగా మద్యం అమ్మకాలు చేసే గొలుసు కట్టు దుకాణం నిర్వాహకులపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని బోయిన్పల్లి ఎస్సై ఎల్ శ్రీకాంత్ తెలిపారు. వారి వెంట హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య కానిస్టేబుల్ రాజ్ కుమార్ ,కానిస్టేబుల్ వెంకటేశం ఉన్నారు.



## రాష్ట్రంలో అరాచక పాలనను అంతం చేద్దాం

### - చాడ వెంకట్ రెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలనను అంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీతో జతకట్టి ఎన్నికల బరిలో ముందుకు సాగుతున్నామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తెలిపారు.సిరిసిల్లలో సిపిఐ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మొదటగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి కార్మికులతో భారీ ర్యాలీగా పద్మశాలి కళ్యాణ భవనంకు తరలివచ్చారు.అనంతరం అక్కడ జరిగిన కార్యకర్తల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కనిపించని నాయకుడు ఎలా పాలకుడు అవుతాడని ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ ను గద్దె దించే లక్ష్యంగా సిపిఐ పార్టీ కాంగ్రెస్తో పొత్తు పెట్టుకుందని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తున్నాయని ఈ ఎన్నికల్లో కార్మికులంతా ఒక్కటై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్మికుల బతుకులు ఆగమయ్యాయని కనీస వేతనం లేక వారి జీవనం దుర్భరంగా మారిందని అన్నారు.ఒక్క సిరిసిల్లలోని 5 వేలకు మందికి పైగా కార్మికులు ఉన్నారని వారికి ప్రభుత్వం నుండి ఒక్క సంక్షేమ పథకం కూడా అందలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యదర్శి ముకుంద రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,పంతం రవి,సామల మల్లేశం, గడ్డం నరసయ్య,జలగం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మకపోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్

**సూర్య చందుర్తి**



అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా చందుర్తి మండలం లోని పలు గ్రామాలలో సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలను అలాగే పోలీస్ స్టేషను మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ తనిఖీలో భాగంగా మండలంలోని నర్సింగాపూర్ వాసిరెడ్డి పల్లె తిమ్మాపూర్ జోగాపూర్ మల్యాల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాలలో ప్లాన్ మార్చు రూట్ మార్చు వాహన తనిఖీలను చేపట్టాలని పోలీస్ అధికారులను సూచనలు సలహాలు ఇచ్చారు అనంతరం చందుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి ఎన్నికల కోడ్ అమలైనప్పటినుండి పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి చందుర్తి సిఐ కిరణ్ కుమార్ ఎస్సై అశోక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్ల పట్టివేత..

**సూర్య ఇల్లందకుంట::**



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామ పరిసర ప్రాంత రహదారిలో ఎక్సైజ్ సీఐ అక్బర్ హుస్సేన్ బృందం ఆధ్వర్యంలో తనిఖీ చేయగా అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం బాటిల్లను పట్టుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాలను చెక్ చేస్తున్న తరుణంలో ముట్లపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి గోదారి అనే వ్యక్తి 6.3 లీటర్ల మద్యం బాటిల్ రవాణా చేస్తుండగా పట్టుకున్నామని దాని విలువ 6,930 రూపాయలని ఎక్సైజ్ సీఐ అక్బర్ హుస్సేన్ తెలిపారు. మద్యం బాటిళ్లను సీజ్ చేసి వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా మద్యం గుడుంబా గంజాయి రవాణా చేసిన నిల్వ ఉంచిన అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు రమాదేవి కబీర్దాస్ హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య కానిస్టేబుల్ విశ్వ మహిళ పద్మావతి శైలజ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ బిజెపి నాయకులను నమ్మి మోసపోతే గోషపడతాం

**- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్**

**సూర్య చందుర్తి**

కాంగ్రెస్ బిజెపి నాయకుల మాయ మాటలను నమ్మి మోసపోతే గోసపడతామని అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చందుర్తి మండలం సనుగుల గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాజీ కరీంనగర్ పార్లమెంటు సభ్యులు వినోద్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే గారడి వేషంలో కాంగ్రెస్ బిజెపి నాయకులు చెప్పే మాయ మాటలకు ప్రజలు నమ్మి వారిని గెలిపిస్తే గోస తప్పదని బంగారు తెలంగాణ దిశగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకొని తెలంగాణలో మరోసారి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని ప్రజలను ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గం బి ఆర్ఎస్ అభ్యర్థి చల్ మెడ లక్ష్మీనరసింహారావు రాజన్న సిరిసిల్ల జిల్లా చైర్ పర్సన్ అరుణ రాఘవరెడ్డి చందుర్తి మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు మేకల ఎల్లయ్య చందుర్తి మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకిని మృతి

**సూర్య,మెట్ పల్లి**



మెట్ పల్లి మండలం మూడు బొమ్మల మేడిపల్లి గ్రామనికి చెందినా పురాణం రంజిత్ (18) రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు.మృతుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం రంజిత్ అనే యువకుడు ఈనెల 15న తన స్నేహితుడు హర్ష తో ద్విచక్ర వాహనం తో మెట్ పల్లి నుండి కి ఇంటికి తిరిగి వస్తుండగా వెంకట్రావుపేట గ్రామా శివారులో ఎదురుగా వస్తున్న మినీ వ్యాన్ డ్రైవర్ అతివేగంగా వచ్చి రంజిత్ వాహనాన్ని డికొన్నడు. మృతుడు రంజిత్ కి తలపై, మొఖం పై , కుడికాలు కి తీవ్ర రక్త గాయాలవ్వగా అంబులన్స్ లో మెట్ పల్లి లోని ప్రైవేటు ఆసుపత్రి కి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం నిజామాబాదు లో గల ప్రైవేటు ఆసుపత్రి లో చేరిపించగా చికిత్స పొందుతూ రంజిత్ ఈ నెల 20 నా సోమవారం మరణించాడు. మృతుడి తండ్రి పురాణం సురేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని మెట్పల్లి ఎస్సై చిరంజీవి తెలిపారు.

## బిఆరెస్ గెలిస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయి

### - మార్కెట్ చైర్మన్ చుక్కరెడ్డి

**సూర్య చొప్పదండి**

బిఆరెస్ గెలిస్తేనే రాష్ట్రం లో కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, సుంకె రవిశంకర్ ను గెలిపించాలని ఎంపీపీ చిలుక రవీందర్,మార్కెట్ చైర్మన్ గడ్డం చుక్కరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి అన్నారు.రావేళ్ళ గ్రామంలో బిఆరెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.సుంకె రవిశంకర్ స్థానికుడని, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు స్థానికేతరులు అని కారు గుర్తు కు ఓటు వేసి రవిశంకర్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో మండల బిఆరెస్ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి,చొప్పదండి నియోజకవర్గం యూత్ ఇంచార్జి బంధారపు అజయ్ కుమార్, మావురం రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మా ధ్యాస అంతా అభివృద్ధి పైనే

**- బండి సంజయ్ ఎంపీ గా గెలిచి ఎన్నినిధులు తెచ్చాడు**

**- కరీంనగర్ ను స్మార్ట్ సిటీ జాబితాలో చేర్చడంలో బిఆర్ఎస్ పాత్ర కీలకం**

**- కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులకు కరీంనగర్ అభివృద్ధిపై ధ్యాస లేదని.. తెలంగాణ ప్రభుత్వం యొక్క ఆలోచన అంతా అభివృద్ధి సంక్షేమం పైనే ఉంటాయని కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు .మంగళవారం రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబేద్కర్ స్టేడియంలో ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు బి వినోద్ కుమార్, మేయర్ యాదగిరి సునీల్ రావు, మంత్రి గంగుల కమలాకర్ మార్నింగ్ వాక్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ పది సంవత్సరాల తెలంగాణ పాలనలో కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని.. ప్రజలంతా కలిసిమెలిసి జీవిస్తున్నారని.. అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే రానున్నఎన్నికల్లో కరీంనగర్ ప్రగతికి ఓటెయ్యండి అని విజ్ఞప్తి చేశారు.. 2015 లో కరీంనగర్ ను స్మార్ట్ సిటీ జాబితాలో చేర్చడంలో సీఎం కేసీఆర్ తో పాటు బి వినోద్ కుమార్ కృషి చేశారని.. స్మార్ట్ సిటీ నిధులు తన వల్లే వచ్చాయని పచ్చి అబద్దాలు పలుకుతున్నాడని మంత్రి అన్నారు.అబద్దాలతో కాలయాపన చేసి బిజెపి కాంగ్రెస్ లకు ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు.



**రానున్నది తెలంగాణ ప్రభుత్వమే**

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే మొదటి స్థానంలోఉందని.. ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్ చాలా గొప్పదని పార్లమెంటులో స్వయంగా కేంద్ర మంత్రులే మెచ్చుకున్నారనిఅన్నారు.. అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉన్నదని అన్నారు.. రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని.. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు.. కాంగ్రెస్ బిజెపి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.. కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న టిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు టిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్ కార్పొరేటర్ తోట రాములు , దుద్దేల శ్రీధర్ దుద్దేల ప్రశాంత్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ శ్రీనివాస్, కన్నం శ్రీనివాస్, బిషన్ సింగ్ ,రమణారెడ్డి, కేంసారం తిరుపతి తదితరులు ఉన్నారు.

# గంగుల నిన్నెందుకు గెలిపించాలి

**- రేషన్ మంత్రివి.. ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చావా.**

**- బీసీ మంత్రివి ఎంత మందికి బీసీ బంధు ఇచ్చినవ్.**

**- తాలు, కటింగ్ పేరుతో క్వింటాలుకు 10 కిలోలు దోచుకుంటావా.**

**- పంట నష్టపోతే పరిహారం ఎందుకివ్వలేదు..**

**- బిజెపి పార్టీ అభ్యర్థి బండి సంజయ్.**

**సూర్య,కరీంనగర్ రూరల్**



గంగుల కమలాకర్ నువ్వే రేషన్ మంత్రివి.. ఒక్క రేషన్ కార్డు ఇయ్యవైతివి. నువ్వే బీసీ మంత్రివి.. బీసీలకు బీసీ బంధు ఇయ్యవైతివి. నువ్వే వడ్ల మంత్రివి తాలు, కటింగ్ పేరుతో క్వింటాలుకు 10 కిలోల వడ్లను దోచుకుంటివి ఇగ నువ్వు చేసిందేముంది? 15 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉంటూ పేదలకు ఇండ్ల ఇయ్యవైతివి..ఇగ నువ్వు చేసిందేమిటి? ప్రజలను దోచుకో వడం, కబ్జాలు తప్ప. అసలు నిన్నెందుకు గెలిపించాలి?" అంటూ కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. పేదలను ఆదుకోవాల్సిన గంగుల కమలాకర్ పేదల భూములను, చెరువు భూములను కబ్జా చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్ లోని చర్లబూ త్కూర్ గ్రామంలో శనివారం బిజెపి పార్టీ అభ్యర్థి బండి సంజయ్ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెర్ల బూత్కూర్ లో ఊరికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు.. గ్రుహలక్ష్మీ పేరుతో 130 మంది దరఖాస్తు చేస్తే ఓట్ల కోసం మంజూరు చేసినట్లు డ్రామాలాడుతున్నరు బీజేపీకి ఓట్లేస్తే గ్రుహ లక్ష్మీ రాదని బెదిరిస్తున్నరు.. బెదిరించి కండువా కప్పుతున్నరు ఈ చెర్ల బూత్కూర్ లో 5 గురికి దళిత బంధు కింద పైసలిచ్చిర్రు ఎంత కమీషన్ వసూలు చేశారో.. ఒక్కొక్కరిదగ్గర 30 శాతం వసూలు చేసిర్రు.వడ్ల మంత్రి గంగులే కదా ఈడ వడ్లు ఎక్కువ పండుతయ్. వడ్ల కటింగ్ పేరుతో క్వింటాలుకు 10 కిలోలు దోచుకుంటుంటే ఈ మంత్రి ఏ పీకుతున్నడు? బీసీ మంత్రి ఆయనే ఒక్కరికైనా బీసీ బందు ఇచ్చిండా? రేషన్ మంత్రి ఆయనే కదా ఒక్క కొత్త రేషన్ కార్డు అయినా ఇచ్చిండా అని ప్రశ్నించాడు. అగ్రికల్చర్ కాలేజీ ఏర్పాటు చేస్తామని చెప్పి ఏకంగా గుట్టను తవ్వి మట్టిని అమ్ముకుంటూ దోచుకుంటున్నరు. బీఆర్ఎస్ లో చేరిత్తేనే పనులిస్తున్నరు. బలవంతంగా కండువా మారుస్తున్నరు. చెర్ల బూత్కురీర్ లో గొల్ల కర్మల 46 వేలు డీడీ కట్టి మూడేళ్లాయే ఇంతవరకు సగం మందికి గొర్లు రాకపాయే వాళ్లెట్ల బతకాల ముదిరాజ్ సోదరుల కోసం ఉపయోగపడే చెరువును క్రీడా ప్రాంగణం పేరుతో పూడ్చేస్తున్నరు. ఇప్పటికే ఎకరం స్థలం పూడ్చేశారు .కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలిద్దరూ భూకబ్జాదారులే.. కంటికి కన్పించిన జాగాలను, చెరువును, గుట్టలను కూడా వదలడం లేదు ఇట్లాంటోళ్లను పొరపాటున గెలిపిస్తే మీ ఇండ్లను కూడా కబ్జా చేస్తరు.చివరగా మీకు చెప్పేదొక్కటే.. మీకోసం పోరాడేవాళ్లకు ఓటేస్తారా? మిమ్ముల్ని దోచుకునే వాళ్లు కావాలా? ఓటుకు రూ.10 వేలు, లక్ష ఫోన్లను గంగుల నమ్ముకున్నడు ధర్మాన్ని, ప్రజలను నేను నమ్ముకున్నా ఏవైపు ఉంటారో మీరే తేల్చుకోండి.. ధర్మంవైపు నిలబడి ప్రశ్నించే గొంతుకకు అండగా నిలవాలని కోరుతున్నను.



దోసెలు వేసిన సిరిసిల్ల బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ

సూర్య రాజన్న సిరిసిల్ల



అవ్వా బాగున్నావా...నీ కొడుకుకి ఓటేసి ఆశీర్వదించు..

ఎన్నికల ప్రచారంలో ఓటును అభ్యర్థిస్తున్న హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి

సూర్య వీణవంక

# ఎన్నికల సిత్రాలు



మనస్సున్న మహా 'లక్ష్మి'...

మంథని మండలం మల్లెపల్లి గ్రామానికి చెందిన ఎరుకల లక్ష్మి అనే అవ్వ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఎన్నికల ఖర్చుల కోసం రూ.10వేలు సాయం అందించింది.

సూర్య మంథని రూరల్



కోరుట్ల పట్టణం 29వ వార్డులో పూరిలు వేస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ సతీమణి కల్వకుంట్ల దీప్తి

సూర్య కోరుట్ల టౌన్

# రసమయి విజయం ఖాయం

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు: జీవీ రామకృష్ణ రావు**



**సూర్య - మానకొండూర్ :**

సీఎం కేసీఆర్ సభకు అశేషంగా తరలివచ్చి విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సుడా చైర్మన్ జీవీ రామకృష్ణ రావు ధన్యవాదాలు తెలిపారు. మానకొండూర్ నియోజవర్గ కేంద్రంలో సుడా క్యాంపు కార్యాలయంలో కెసిఆర్ సభ విజయవంతం పై ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు కెసిఆర్ సభకు తరలివచ్చిన జనాన్ని చూస్తేనే రసమయి విజయం వన్ సైడ్ అయిపోయిందని జివిఆర్ తెలిపారు. కెసిఆర్ సభ ద్వారా మానకొండూరు నియోజకవర్గంలో దళిత బంధు 100% ప్రతి ఒక్క కుటుంబానికి వచ్చేలా తానే చర్యలు తీసుకుంటారని కెసిఆర్ హామీ ఇవ్వడం సంతోషిదాకమన్నారు. కావున మానకొండూరు నియోజక వర్గంలోని దళిత బాంధవులందరూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతూ రసమయి బాలకిషన్ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఆటో కార్మికులకు, యజమానులకు ఫిట్నెస్ పన్నును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ తెలిపారన్నారు. మానకొండూరు సీఎం కేసీఆర్ సభ నుండి కొత్త హామీలు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు.జిల్లాస్థాయిలో అయ్యే మీటింగ్ కు తరలివచ్చినట్లుగా మానకొండూరు నియోజకవర్గం ప్రజలు తరలి రావడం పట్ల సీఎం కేసీఆర్ వర్షం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ సర్పంచులు దేవ సతీష్ రెడ్డి, రొడ్డ పృథ్వీరాజ్, మర్రి కొండయ్య యాదవ్, రామంచ గోపాల్ రెడ్డి, నాయకులు శాతరాజు యాదగిరి, పడాల సతీష్ గౌడ్, పరునంది కిషన్, నెల్లి మురళి, దండ బోయిన శేఖర్, గుర్రం కిరణ్ గౌడ్, పురం అనిల్, రాయికంటి కిరణ్ ,ఉండుండి అనిల్ తదితరులు పాల్గొన్నారు..